## క్లుప్తంగా

### అంబేద్కర్ చిత్రపటం బహూకరణ

**తుంగతుర్తి :** సీఎం కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయానికి బీఆర్ఎస్ నాయకుడు తడమళ్ల రవికుమార్ శుక్రవారం అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, నాయకులు గుండగాని రాములు, మట్టపల్లి శ్రీశైలం, నల్లు రామచంద్రారెడ్డి, కటకం వెంకటేశ్వర్లు, ఈరోజీ, యాకునాయక్, శ్రీను, భిక్షం, వెంకన్న, పరమేష్, నాగమల్లు, బాబు, వెంకన్న, శ్రీకాంత్, మహేష్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

### సీఐ మన్మోహన్‌కు గోల్డ్‌మెడల్



గోల్డ్ మెడల్‌తో సీఐ మన్మోహన్

**అర్వపల్లి :** జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన ఎల్‌బీ నగర్ సీసీఎస్ సీఐగా పనిచేస్తున్న ఎల్లంల మన్మోహన్ గోల్డ్ మెడల్ పొందారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్‌లో జరుగుతున్న ఆలిండియా 66వ పోలీస్ డ్యూటీ మీట్‌లో నిర్వహించిన లా పరీక్షల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిలిచారు. దీంతో శుక్రవారం రాత్రి ఆయన అక్కడి పోలీసు అధికారుల నుంచి గోల్డ్ మెడల్ అందుకున్నారు.

### వైభవంగా ద్వాదశ ప్రదక్షిణలు


స్వామి, అమ్మవార్లను ఊరేగిస్తున్న భక్తులు

**అర్వపల్లి :** అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం అర్ధరాత్రి ద్వాదశ ప్రదక్షిణలు, వసంతోత్సవంను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నర్సింహస్వామిని దేవరాజ వాహనంపై, అమ్మవార్లు శ్రీదేవి, భూదేవిల విగ్రహాలను పల్లకిలో అధిష్ఠింపజేసి ఆలయం చుట్టూ నాలుగు మాడ వీధుల్లో 12సార్లు ప్రదక్షిణలు చేశారు. అనంతరం రంగులు గుప్పుకొని వసంతోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

### రామలింగేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం


పార్వతీరామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**మద్దిరాల :** మండల కేంద్రంలోని శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు మాట్లాడుతూ 21వతేదీ వరకు జరిగే ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ యల్లు శివారెడ్డి, శివప్రసాద్ శర్మ, కుశలవయ్య పాల్గొన్నారు.

### ఖాజా నసీరుద్దీన్‌బాబా ఉర్సు


అర్వపల్లి : గంధం ఊరేగింపులో పాల్గొన్న ఎంపీపీ మన్నె రేణుక, నిర్వాహకులు

**అర్వపల్లి :** ఉయ్యాలవాడ ఆవాసం కుమ్మరిగూడెంలో ఖజానసీరుద్దీన్ బాబా దర్గా ఉర్సు శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గంధం ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్, సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య, ఉపసర్పంచ్ శనిగారపు సుశీల, సత్తయ్య, కోటమర్తి శ్రీరాములు, నాగరాజు, వెంకన్న, ముజవర్ మదార్, దస్తగిరి, ఎస్కే రఫీ, జాని, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

**గుంజలూరులో ఉర్సు**

**చివ్వెంల :** గుంజలూరు గ్రామంలో శుక్రవారం ఉర్సును ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పాత మసీద్‌లో శ్రీ జాన్‌పహాడ్ సైదులు స్వామిని పునః ప్రతిష్ఠించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామంలో గంధం ఊరెంగిపు నిర్వహించి, అన్నదానం ఏర్పాటు చేశారు.


వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు


దురాజ్‌పల్లి : కేక్ కట్ చేసి ఉద్యోగులకు తినిపిస్తున్న కలెక్టర్


తిరుమలగిరిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్


సూర్యాపేట : మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ


సూర్యాపేట రూరల్ : మొక్క నాటుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ


అర్వపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


చివ్వెంల : దురాజ్‌పల్లిలోని అనాథాశ్రమంలో..

**దురాజ్‌పల్లి :** సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఉపాధి హామీ పథకం ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్. వెంకట్రావు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ ఎస్.కిరణ్‌కుమార్, సీఈఓ జి.సురేష్, డీపీఓ యాదయ్య, ఉపాధి హామీ పథకం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బండి రామకృష్ణారెడ్డి, కోశాధికారి బూరుగుల శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్స్ అండ్ అకౌంట్స్ అసిస్టెంట్స్ యూనియన్ అధ్యక్షుడు బొబ్బిలి సుధీర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

**చివ్వెంల :** కేసీఆర్ జన్మదినం సందర్భంగా దురాజ్‌పల్లి ఆలేటి ఆటం అనాథాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, డీఆర్డీఏపీడీ కిరణ్ కుమార్, డీఎఫ్ఓ సతీష్, డీపీఓ యాదయ్య, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు యాదవ్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..**

కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దురాజ్‌పల్లి అనాథాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో యువజన విభాగం నాయకుడు మద్దికుంట్ల చింటు, వై.వెంకటేశ్వర్లు, గుర్రం సత్యనారాయణరెడ్డి, పెన్‌పహాడ్ ఎంపీపీ భిక్షం, వైస్ ఎంపీపీ జీవన్‌రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

**బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..**

సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** కేసీఆర్ జన్మదిన వేడుకలను తిరుమలగిరిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరిలో ఎమ్మెల్యే కిశోర్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్, ఎంపీపీ స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**సూర్యాపేట రూరల్ :** సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, గొర్ల గన్నారెడ్డి, శంకర్, సర్పంచ్ నాగయ్య, ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట :** కేసీఆర్ జన్మదినం సందర్భంగా పదో వార్డులోని ప్రకృతి వనంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమిషనర్ పెడబల్లి రామానుజులరెడ్డిలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బచ్చలకూరిశ్రీను, చింతలపాటి భరత్, వెంపటి సురేష్, మున్సిపల్ డీఈ.సత్యారావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. పూలసెంటర్ సమీపంలో వ్యాపారుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ పాల్గొన్నారు.

**అర్వపల్లి :** అర్వపల్లిలో శుక్రవారం కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ పంది ఎర్రనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


చివ్వెంల : అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్


నూతనకల్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

**ఎంపీడీఓ కార్యాలయంలో..**

అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈజీఎస్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్, సీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి సుధీర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నర్సింహరాజు, ఏపీఎం మల్లేష్ పాల్గొన్నారు.

**ఆత్మకూర్ (ఎస్) :** సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా నెమ్మికల్లు దండుమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తూడి నర్సింహారావు, ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి, బత్తుల ప్రసాద్, ముద్దం కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల్లో కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, నాయకులు గుండగాని రాములు, శ్రీశైలం పాల్గొన్నారు.

**నాగారం :** సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల పరిధిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మార్కెట్‌కమిటీ మాజీ వైస్‌చైర్మన్ గుండగాని అంబయ్య, దోమల బాలమల్లు, కూరం వెంకన్న, గుంటకండ్ల ముకుందారెడ్డి పాల్గొన్నారు.

**నూతనకల్ :** సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. వేడుకల్లో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్యయాదవ్, ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి, సర్పంచ్‌లు కొంపెల్లి రాంరెడ్డి, ఉషారాంకిషన్‌రావు పాల్గొన్నారు.

**మద్దిరాల :** సీఎం కేసీఆర్ జన్మదిన వేడులకను ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో రైతు బంధు జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, జిల్లా గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ దుగ్యాల రవీదర్‌రావు, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, ఆకుల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేట : కేక్ కట్ చేస్తున్న గండూరి పావని కృపాకర్


ఆత్మకూర్(ఎస్) : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


తుంగతుర్తిలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నాగారంలో కేక్‌కట్ చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు


చివ్వెంల : సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


మద్దిరాల : మొక్క నాటుతున్న ఎస్‌ఏ.రజాక్, నాయకులు

### ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

**నాగారం :** కంటి వెలుగు శిబిరాల్లో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల అన్నారు. శుక్రవారం నాగారం బంగ్లాలో ఏర్పాటు చేసిన కంటి వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో సంపూర్ణ అంధత్వ నివారణకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అనంతరం వైద్యసిబ్బంది 141 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 49 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం కర్ణాకర్, దోమల బాలమల్లు, కూరం వెంకన్న, మురళీ, డాక్టర్ హర్షవర్ధన్, అప్తోమెటిస్ట్ డాక్టర్ కె.ఉమ, కార్యదర్శి శోభన్, వైద్య సిబ్బంది, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** అన్నారం బ్రిడ్జి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఎంపీపీ నెమ్మాది భిక్షం ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచ్ మీసాల రమణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, లింగయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

### విద్యా సంస్థల్లో 'కంటి వెలుగు' నిర్వహించాలి

**దురాజ్‌పల్లి :** ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విద్యాసంస్థల్లో నిర్వహించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి కోరారు. శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలంను కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. కంటి వెలుగు కేంద్రాల్లో 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయసు గల వారికి కంటి పరీక్షలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థుల్లో కూడా చాలామందికి కంటి సమస్యలు ఉన్నాయని, వారికి కూడా కంటి పరీక్ష శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు శివ, శ్రీకాంత్, అజయ్ పాల్గొన్నారు.

### క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిశోర్

**నాగారం :** సమాచార హక్కు వికాస సమితి 2023 నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శుక్రవారం తిరుమలగిరిలోని తన నివాసంలో ఆవిష్కరిచారు. కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందారెడ్డి, నాగారం మండల అధ్యక్షుడు తీగుళ్ల ప్రశాంత్, నియోజకవర్గ కార్యదర్శి కన్నెబోయిన అంజయ్య, చిత్తలూరి యాదగిరి, తీగుల్ల యాదగిరి, నర్సింగ వెంకన్న పాల్గొన్నారు.

### బండ ప్రకాష్‌ను కలిసిన ముదిరాజ్ నాయకులు

**మద్దిరాల :** శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బండ ప్రకాష్ ముదిరా జ్‌ను శాసన మండలి ప్రాంగణంలో ముదిరా జ్‌ల సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు బాషబోయిన సోమయ్య శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల మత్స్య సొసైటీ ఉపాధ్యక్షుడు కొండ చంద్రయ్య, కార్యదర్శి గంగరబోయిన వీరయ్య, భాషబోయిన జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్(ఎస్) :** శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బండ ప్రకాష్‌ను ఆత్మకూరు మండల ముదిరాజ్ నాయకులు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఈదుల యాదగిరి ముదిరాజ్, మండల మహాసభ అధ్యక్షుడు చక్కల వీరభద్రయ్య, యువత అధ్యక్షుడు బోనగిరి వీరబద్రి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇళ్లు


మోకు ధరించిన రమేష్‌రెడ్డి

**ఆత్మకూర్ (ఎస్) :** తొమ్మిది ఏళ్ల పాలనలో కేసీఆర్ పేదవారికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు మాత్రమే కనిపిస్తున్నాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రలో భాగంగా శుక్రవారం పాశంబండతండా, పాత సూర్యాపేట, శంకన్నగూడెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తుందని తెలిపారు. ధరణితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ధరణిని వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుముల గోపాల్‌రెడ్డి, షఫిఉల్లా, నామ ప్రవీణ్, దండ అరవింద్‌రెడ్డి, సైదులు, నాగయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా..

**మృతులకు ఎమ్మెల్యే నివాళి**

**తిరుమలగిరి :** అనంతారం బీఆర్ఎస్ నాయకుడు కారుపోతుల యాదగిరి తండ్రి కారుపోతుల సత్తయ్య ఇటీవల మృతి చెందారు. దీంతో మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే కిశోర్ పరామర్శించారు. సత్తయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, చాగంటి రాములు, శంకర్, నరేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

**అర్వపల్లి :** కోడూరుకు చెందిన బీసీసెల్ మండల ఉపాధ్యక్షుడు పేర్ల బుచ్చయ్య తల్లి, సీనియర్ నాయకురాలు మల్లమ్మ ఇటీవల మరణించడంతో గురువారం రాత్రి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, వల్లపు గంగయ్య, సంతు, వెంకన్న, బుచ్చయ్య, యల్లయ్య, మోహనచారి, సురేష్ పాల్గొన్నారు.

**విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ**

**నూతనకల్ :** యడవెల్లి గ్రామానికి చెందిన బంటు పావని జ్ఞాపకార్థం సోదరుడు బంటు జానయ్య, సోదరి ముత్తమ్మలు స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం 120మంది విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్‌కుమార్, యాదగిరి, క్రాంతికుమార్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

**పాలిటెక్నిక్‌తో విద్యార్థులకు బంగారు బాట**

**నూతనకల్ :** పదో తరగతి పాసైన విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్య బంగారు బాటలు వేస్తుందని సూర్యాపేట ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ అధ్యాపకులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేజీబీవీలో విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యపై అవగాహన కల్పించారు. పాలిటెక్నిక్ విద్యనభ్యసించిన విద్యార్థులు నేరుగా ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చని తెలిపారు. పాలిటెక్నిక్ వల్ల ఏ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించబడతాయో తెలిపే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ అధ్యాపకులు లింగస్వామి, సీహెచ్ కృష్ణ, ఎం.రామనర్సయ్య, కేజీబీవీ ఎస్ఓ మాధవి తదితరులు పాల్గొన్నారు.

**మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్‌గా సత్యం**

**తిరుమలగిరి :** జలాల్‌పురం మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్‌గా ముత్తినేని సత్యం శుక్రవారం దేవస్థానం ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి దేవస్థానం ఏఈఓ వెంకటలక్ష్మి హాజరయ్యారు. సభ్యులుగా వేముల దేవయ్య, ఉపేంద్ర, చాగోని శ్రీను, ముద్దసాని అంజయ్యలు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎన్నికైన పాలక వర్గాన్ని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెడ్డు భాస్కర్, ఎంపీటీసీ సభ్యులు ధరావత్ రంగమ్మరవి, దొంగరి రాములు, ముత్తినేని భాస్కర్, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

**వీరయ్య మృతి తీరనిలోటు**

**ఆత్మకూర్ (ఎస్) :** గుండ్లపల్లి వీరయ్య మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటని మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఏపూరులో ఇటీవల హత్యకు గురైన గుండ్లపల్లి వీరయ్య కుటుంబాన్ని శుక్రవారం ఆయన పరామర్శించారు. మృతుడి చిత్ర పటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కొప్పుల వేణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కందాళ వెంకటరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, దామిడి రాజు తదితరులు ఉన్నారు.

# పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం


నూతనకల్ : మాచనపల్లి పాఠశాలలో స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు


అర్వపల్లి : కాసర్లపహాడ్ జెడ్పీహెచ్‌ఎస్‌లో..


ఆత్మకూరు ప్రాథమిక పాఠశాలలో..


తుంగతుర్తి : వెలుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో..


ఆత్మకూర్(ఎస్) : దాచారం పాఠశాలలో..


సూర్యాపేటటౌన్ : జీఆర్ వివేకావాణి స్కూల్‌లో..

**సూర్యాపేటటౌన్ :** జిల్లా కేంద్రంలోని జీఆర్ వివేకావాణి పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వివిధ వేషధారణల్లో అలరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సంతోష్‌శర్మ, ప్రిన్సిపల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** వెలుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య, హెచ్‌ఎం రామతార, ఉపాధ్యాయులు గురువయ్య, వెంకట్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

**నాగారం :** శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శైలజ, ఉపాధ్యాయులు సీహెచ్ శ్రీరామ్, విద్యార్థులు పాల్గొన్నారు.

**అర్వపల్లి :** కాసర్లపహాడ్ జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రతిభ చూపినవారికి ఎంఈఓ బాలునాయక్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దబ్బేటి జ్యోతిరాణి, హెచ్‌ఎం డి.యల్లయ్య, ఉపాధ్యాయులు ఎస్.దుర్గయ్య, కె.వెంకట్‌రెడ్డి, వై.శ్రీధర్‌రెడ్డి, బి.వేమారెడ్డి, ఎండీ నుస్రత్ ఉన్నీసాబేగం, జి.ఉమారాణి పాల్గొన్నారు.

**నూతనకల్ :** మాచనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మేడిపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సమత, సుధీర్, ప్రశంస, సంతోష్ పాల్గొన్నారు.

**ఆత్మకూర్ (ఎస్) :** ఆత్మకూరు ప్రాథమిక పాఠశాల, దాచారం ప్రాథమికోన్నత పాఠశాలల్లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, శంకర్‌రావు, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, సంతోష్‌కుమార్, వనజ, ప్రభాకర్, యాదగిరి, రామనర్సయ్య, వాణి, షర్మిల, ఉమామహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

**మద్దిరాల :** చిన్ననెమిల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో హెచ్‌ఎం శివయ్య, శ్రీనివాస్, హత్రున్, ఉపేందర్‌రెడ్డి, యాకయ్య, సాల్మన్, ప్రదీప్‌కుమార్, మధు, ఉపేందర్, అవిలయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** మండల పరిధిలోని పొట్లపహాడ్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.


పెన్‌పహాడ్ : పొట్లపహాడ్ ప్రాథమిక పాఠశాలలో..


మద్దిరాల : చిన్ననెమిల జెడ్పీహెచ్‌ఎస్‌లో..


నాగారం : శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో ..